ప్రజాశక్తి

మంగళవారం 31 జనవరి 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

వినుకొండకు సిఎం వరాలు

- ప్రభుత్వ ఆస్పత్రిలో 100 పడకలకు అనుమతి
- బొల్లాపల్లిలో తాగునీటి సరఫరాకు రూ.12 కోట్లు
- ముస్లిమ్ మైనార్టీ కాలేజీ ఏర్పాటుకు అంగీకారం





లబ్ధిదార్లకు మెగా చెక్కును అందిస్తున్న సిఎం, నగదు జమ కోసం బటన్ నొక్కుతున్న ముఖ్యమంత్రి

ప్రజాశక్తి - వినుకొండ

జగనన్న చేదోడు పథకం కింద రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదార్లకు నగదును సిఎం జగన్‌మోహన్‌రెడ్డి వినుకొండ నుండి జమ చేశారు. ఈ మేరకు స్థానిక వెల్లటూరు రోడ్డులో గురువారం నిర్వహించిన సభకు ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ వినుకొండకు పలు వరాలు ప్రకటించారు. నియోజకవర్గంలో పలు సమస్యలపై ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సిఎం సభలో ప్రస్తావించారు. బొల్లాపల్లి మండలంలోని పలు గ్రామాలకు తాగునీరు సౌకర్యం రూ.12 కోట్లు మంజూరు చేస్తామన్నారు. వినుకొండ పట్టణంలో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను100 పడకల ఆసుపత్రిగా మారుస్తామని, ఇందుకు రూ.15 కోట్లు మంజూరు చేస్తున్నామని సిఎం ప్రకటించారు. వినుకొండకు ముస్లిం మైనారిటీ కాలేజీ ఏర్పాటుకు ముఖ్యమంత్రి అంగీకరించారు. వినుకొండ నియోజకవర్గ అభివద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. బొల్లాపల్లి మండలం మూగచింతలపాలెం ఎన్ఎస్‌పి డీప్ కట్ నుండి పైప్‌లైను నిర్మాణం చేపట్టడం వల్ల 20 గ్రామాలకు తాగునీరు అందిస్తామని తెచ్చిన ప్రతిపాదనను అనుమతిస్తూ రూ.12 కోట్లు నిధులు ఇస్తామని సిఎం ప్రకటించారు.

సీఎం భిక్షతోనే ఎమ్మెల్యే నాయ్యా..

ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్ పెట్టిన భిక్షతోనే తాను ఎమ్మెల్యేని అయ్యాయని బ్రహ్మనాయుడు అన్నారు. సిఎం సహకారంతో ఘాట్ రోడ్డు నిర్మాణం, వినుకొండలో తాగునీటి సమస్యను పరిష్కరించడంతోపాటు, రోడ్ల విస్తరించామన్నారు. ఎన్ఎస్‌పి స్థలంలో 350 షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి సీఎం అవకాశం కల్పించారని చెప్పారు. అగ్ర హారం భూములకు రీ సర్వే ద్వారా హక్కులు కల్పిస్తామన్నారు. సభలో మంత్రులు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, కారుమూరు నాగేశ్వరరావు, అంబటి రాంబాబు, విడదల రజిని, మేరుగ నాగార్జున, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీలు తలసిల రఘురాం, జంగా కృష్ణమూర్తి, లేళ్లఅప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కాసు మహేష్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నంబూరు శంకరరావు, కిలారు రోశయ్య, కలెక్టర్ ఎల్.శివశంకర్, మాజీ ఎమ్మెల్యేలు మక్కెన మల్లికార్జునరావు, మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు.

2లో

గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న మేయర్, కెఎస్ లక్ష్మణరావు, వర్సిటీ వీసీ

గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మేయర్ మనోహర్ నాయుడు

తెనాలిలో గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

వార్తలు లోపలి పేజీల్లో

జీవో 1ని రద్దు చేయాలని

మహాత్మా గాంధీ విగ్రహాల వద్ద నిరసన

సత్తెనపల్లి ప్రభుత్వాస్పత్రిలో వైద్యం పొందుతున్న విద్యార్థినులు

ఐదుగురితో విచారణ కమిటీ

- మూడ్రోజుల్లో నివేదించాలని కలెక్టర్ ఆదేశం
- జిజిహెచ్‌కు నలుగురు విద్యార్థినులు

2 లో

విద్యుద్ఘాతానికి గురైన బాలుడు మృతి

- న్యాయం కోసం మృతదేహంతో రహదారిపై ఆందోళన
- కలెక్టర్, ఇతర అధికారులతో చర్చలు

ప్రజాశక్తి - నకరికల్లు

విద్యుత్ శాఖాధికారుల నిర్లక్ష్యమే తమ బిడ్డ మృతికి కారణమని తల్లిదండ్రులు, బంధువులు మండిపడ్డారు. మండల కేంద్రమైన నకరికల్లులోని ఇందిరమ్మ కాలనీకి వాసులు స్థానిక అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై బాలుని మృతదేహంతో సోమవారం సాయంత్రం ఆందోళనకు దిగారు. దీనిపై మృతుని కుటుంబీకులు, బంధువుల వివరాల ప్రకారం.. ఇందిరమ్మ కాలనీకి చెందిన చింతాలు, అంకమ్మ దంపతుల చిన్న కుమారుడు సిహెచ్ గౌతమ్ (9) ఈనెల 18వ తేదీ సాయంత్రం స్థానిక పాఠశాల సమీపంలో గాలిపటంతో ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో గాలిపటం పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫారంపై పడింది. దాన్ని తీసుకునే ప్రయత్నంలో గౌతమ్ తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు వెంటనే నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)కు తరలించారు. అప్పటి నుండి చికిత్స పొందుతున్న బాలుడు సోమవారం మృతి చెందాడు. దీంతో బాలుని మృతదేహం ఉన్న అంబులెన్స్‌ను రహదారిపై పెట్టి కుటుంబీకులు, బంధువులు ఆందోళనకు దిగారు. ట్రాన్స్‌ఫారం పాఠశాలకు సమీపంలో తక్కువ ఎత్తులో ఉందని, చుట్టూ ఫెన్సింగ్ కూడా లేదని అన్నారు. దీనిపై అధికారులకు గతంలో పలుమార్లు ఫిర్యాదు చేసినా స్పందించలేదని

2లో

బాలుని మృతదేహం ఉన్న అంబులెన్‌తో రహదారిపై ఆందోళన చేస్తున్న మృతుని కుటుంబీకులు, బంధువులు

కోనేరు లక్ష్మయ్య స్మారక ట్రోఫీ- 2023 క్రీడలు ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కోనేరు లక్ష్మయ్య స్మారక ట్రోఫీ- 2023 క్రీడలను సోమవారం కెఎల్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో సలహాదారు, విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్ లాంచనంగా ప్రారంభించారు.కెఎల్ యు పూర్వ విద్యార్థిని శ్రీవిద్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కోనేరు లక్ష్మయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోనేరు లక్ష్మయ్య స్మారక ట్రోఫీ ని 2015 వ సంవత్సరం నుండి ప్రతీ ఏటా జరుపుతున్నామన్నారు. ఈ ఏడాది ఈ నెల 30 నుండి ఫిబ్రవరి 1 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలకు ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణల నుండి నాలుగు రాష్ట్రాల నుండి సుమారు 174 జట్లు ఈ క్రీడల్లో పాల్గొంటున్నాయని అన్నారు. క్రీడల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు అన్ని రకాల వసతులను ఏర్పాటు చేశామన్నారు. తొలిరోజు వాలీబాల్, బ్యాడ్మింటన్ డబుల్స్ పురుషులు, బ్యాడ్మింటన్ సింగిల్స్ మహిళలు ప్రారంభమయ్యాయి. అయితే ఇంకా కబడ్డీ, ఖో-ఖో పురుషులు, ఖో-ఖో మహిళలు, హ్యాండ్‌బాల్, చదరంగం పురుషులు మరు మహిళలు, బ్యాడ్మింటన్ సింగిల్స్ పురుషులు పలు రకాల క్రీడలు మంగళవారం, బుదవారం నాడు జరుగుతాయని వ్యాయామ విభాగం ఇంచార్జి అధిపతి డాక్టర్ కె.సుజాత తెలిపారు. అనంతరం ముఖ్య అతిథిగా హాజరయిన కెఎల్ యు పూర్వ విద్యార్థిని శ్రీ విధ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎ.జగదీష్ సలహాదారు , విద్యార్థి వ్యవహారాల డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్, క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ , వ్యాయామ ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ప్రత్యేక వాహనాలు

ఎఎన్‌యులో ఎకోఫ్రెండ్లీ రవాణాకు శ్రీకారం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

వివిధ అవసరాల నిమిత్తం వర్సిటీకి వచ్చే దివ్యాంగులకు, వద్ధులకు సౌకర్యవంతంగా ఉండేలా వర్సిటీ ఎకోఫ్రెండ్లీ బ్యాటరీ వాహనాలను ఏర్పాటుచేసింది. ఈ వాహనాలను విసి ఆచార్య పి. రాజశేఖర్ సోమవారం ప్రారంభించారు. కమ్యునిటీ సోషల్ రెస్పాన్సిబులిటీ విభాగం సహకారంతో సుమారు రూ. 14లక్షలు వెచ్చింది. ఈవాహనాలు కొనుగోలు ఏర్పాటుచేశారు. కోయంబత్తూర్ నుంచి ఈ వాహనాలను తెప్పించారు. వర్సిటీలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలలో భాగంగా ఎకోఫ్రెండ్లీ వాహనాలను అందుబాటులోకి తెచ్చారు. ఈ ఉదయం 10గం. నుంచి వర్సిటీ మెయిన్ గేట్ వద్ద అందుబాటులో ఉంటాయి. వద్ధులు, దివ్యాంగులు వర్సిటీలోకి వచ్చేటప్పుడు వాటిని వినియోగించుకోవచ్చు. మెయిన్ గేట్ నుంచి పరీక్షాభవన్, వసతిగహాలు, దూరవిద్యా కేంద్రం, ప్రిన్సిపాల్స్ కార్యాలయాలు వంటి ప్రాంతాలకు వెళ్ళేందుకు వెసులుబాటు ఉంటుంది. విద్యా సంబంధ విషయాలలో ముందున్న వర్సిటీ సామాజిక సేవల్లో కూడా ఉన్నత స్థానానికి చేరుకోవాలనే ఆకాంక్షతో ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు వీసి రాజశేఖర్ పేర్కొన్నారు. కాగా వర్సిటీలో ఇప్పటికే సాయంత్రం సమయంలో వర్సిటీ నుంచి గుంటూరు, విజయవాడలకు విద్యార్థులకు ఉచిత బస్ సౌకర్యాన్ని వర్సిటీ కల్పించింది. అలాగే విద్యార్థులకు ఆరోగ్యానికి ఆల్కలైన్ వాటర్ సౌకర్యాన్ని కూడా ప్రారంభించింది. వీటి ద్వారా విద్యార్థులకు మెరుగైన సేవలు అందించే యూనివర్సిటీల్లో నాగార్జున యూనివర్సిటీ ముందుంటుందని పలువురు అధికారులు, ఉద్యోగులు వీసి ఆచార్య రాజశేఖర్ కు ధన్యవాదాలు తెలియజస్తున్నారు.

ఐదుగురితో విచారణ కమిటీ

- మూడ్రోజుల్లో నివేదించాలని కలెక్టర్ ఆదేశం
- జిజిహెచ్‌కు నలుగురు విద్యార్థినులు

సత్తెనపల్లి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి రామకృష్ణాపురంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గరుకుల పాఠశాలలో 138 మంది అస్వస్థతకు గురి కావడం కలకలం రేపింది. ఆహారం కలుషితం కావడం వల్లే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని తెలుస్తోంది. ఈ అంశంపై వెంటనే స్పందించిన ప్రభుత్వం జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఐదుగురు అధికారులతో కమిటీని వేసింది. ఈ కమిటీలో స్పెషల్ కలెక్టర్ వసంతబాబు, సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఓబుల నాయుడు, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ షేక్ గౌస్ మొహిదీన్, ఆస్పత్రి సివిల్ సర్జన్ లక్ష్మణరావు, సత్తెనపల్లి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివి శ్రీనివాస్ ఉన్నారు. ఘటనపై ఈ కమిటీ విచారణ చేసి నివేదికను మూడ్రోజుల్లో ఇవ్వాలని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఉత్తర్వులిచ్చారు.

గురుకులంలో 620 మంది విద్యార్థినులు చదువుతుండగా వారిలో 138 మంది అస్వస్థతకు గురయ్యారు. వీరిని సత్తెనపల్లి ఏరియా ఆస్పత్రికి తరలించారు. 60 మందికి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పంపించారు. మరో 50 మందికి సెలైన్ ఎక్కించారు. పాఠశాలలో ఉన్న బాలికల్లో 80 మందికి పరీక్షలు నిర్వహించి వారిలో 15కి అనారోగ్య లక్షణాలు రావడంతో ఆరోగ్య పరీక్షలు చేశారు. తీవ్ర అస్వస్థతకు గురైన వారిలో నలుగురిని గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జిజిహెచ్)కు తరలిం చారు. ఎవరి ఆరోగ్యమైనా ఆందోళన కరంగా మారితే మెరుగైన వైద్యం కోసం తరలించేందుకు 2 అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు.

మరోవైపు విద్యార్థినులు తిన్న ఆహారం, తాగునీటి నమూనాలను పరీక్షకు పంపించారు. గురుకులంలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు మంగళవారం ఒక్కరోజు హాస్టల్, పాఠశాలకు సెలువు ప్రకటించారు. బాధితులను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయలక్ష్మి, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ పరామర్శించి ధైర్యం చెప్పారు. తల్లిదండ్రులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బాలికలందరికీ పూర్తిస్థాయి ఆరోగ్యం వచ్చేవరకు ప్రభుత్వం వైద్య సహాయక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఇప్పటివరకు 180 మంది బాలికల్లో 70 మందిని డిశ్చార్జి చేశామని, మిగతా 110 మందిలో ఒకరిని మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు పంపామన్నారు. మిగతా వారికి మరోసారి వైద్య పరీక్షలు నిర్వహించి డిశ్చార్జి చేస్తామని కలెక్టర్ చెప్పారు. ఆరోగ్యం బాగున్న బాలికలు వారి తల్లదండ్రులకు సమాచారం ఇచ్చి ఇంటికి పంపించారు.

విద్యుద్ఘాతానికి గురైన బాలుడు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహానికి గురయ్యారు. ఆందోళనతో వాహనాలు భారీగా నిలిచి పోవడంతో పోలీసులకు అక్కడికి చేరుకున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని సర్దిచెప్పి ఆందోళన విరమింపజేశారు. అనంతరం విద్యుత్ ఎఇ దానియేలును పిలిపించి తహశీల్దార్ సురేష్, సత్తెనపల్లి రూరల్ సిఐ ఉమేష్ సమక్షంలో బాధితులతో అధికారులు చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌తో ఫోన్‌లో మాట్లాడించగా రూ.20 లక్షల పరిహారం, కుటుంబంలో ఒకరిరి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బాధితులు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం తమ కార్యాలయానికి వస్తే సిఎం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి పరిష్కరిస్తామని కలెక్టర్ చెప్పారు.

1, 2 తేదీల్లో ఎఎన్‌యులో జాతీయ సదస్సు

ప్రజాశక్తి - ఎఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఫార్మశీ కళాశాల ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ నిధుల సంఘం సౌజన్యంతో "అడ్వాన్స్ ఇన్ ఫైటోమెడిసిన్ ఫైటో నానో కంపోసిట్స్" అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు సెమినార్ డైరెక్టర్ డా. పి. రవి తెలిపారు. ఫిబ్రవరి 1, 2వ తేదీలలో నిర్వహించే సదస్సును విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ ప్రారంభిస్తారని చెప్పారు. అనంతరం హైదరాబాద్ రీసెర్చ్ఇన్ ఎన్ ఐ పి ఈ అర్ డీన్ ప్రో. ఎన్. శ్రీనివాస్, "హర్నెస్సింగ్ ద పోటెన్సియల్ అఫ్ నాచురల్ ప్రొడక్ట్స్ ఇన్ డ్రగ్ డిస్కవరీ" అనే అంశం పై ప్రసంగిస్తారన్నారు. ప్లీనరీ 2 లో ఐ .ఐ. సి.టి- ప్రిన్సిపాల్ సైంటిస్ట్ , డా. కే. సురేష్ బాబు "ఇంపార్టెన్స్ ఆఫ్ నాచురల్ ప్రొడక్ట్స్ అండ్ థేయిర్ కాంట్రిబ్యూషన్ టు హెల్త్ అండ్ సొసైటీ" అనే అంశం పై, ప్లీనరీ-3 లో ఆచార్య ఎన్.జి. రంగా అగ్రి కల్చరల్ విశ్వవిద్యాలయ ప్రిన్సిపాల్ సైంటిస్టు డా. టి ఎన్ వి కె వి ప్రసాద్ "బిఒజెనిక్ నానో స్కేల్ మెటీరియల్ ఫర్ మెడికల్ అప్లికేషన్స్" అనే అంశంపై ప్రసంగిస్తారని తెలిపారు. రెండవరోజు ప్లీనరీ -4లో ది అట్లాంటిస్ ఫైటోటెక్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, డా .కే.బాబు రావు ప్రసంగిస్తారని తెలిపారు.

ప్రముఖ వ్యాపారవేత్త అమరా వెంకటేశ్వరరావు ఆత్మహత్యాయత్నం

పరిస్థితి విషమం - 24 గడిస్తే కానీ ఏ సంగతి చెప్పలేమంటున్న వైద్యులు

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రముఖ వ్యాపార వేత్త అమరా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నా లజీ కళాశాల వ్యవస్థాపకులు పట్ట ణానికి చెందిన అమరా వెంకటేశ్వర్లు సోమవారం తన నివాసంలో ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డారు. గమ నించిన కుటుంబ సభ్యులు హుటా హుటిన పట్టణం లోని ఒక ప్రయి వేటు హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని 24 గంటలు గడిస్తే కానీ ఏ సంగతి చెప్పలేమని వైద్యులు తెలిపారు. పట్టణంలోని ప్రకాష్ నగర్ లో నివాసముంటున్న ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన అమరా వెంకటేశ్వర్లు 2009 లో నాదెండ్ల మండలం సాతు లూరు పరిధిలో జాతీయ స్థాయి ప్రమాణాలతో కొంత భాగస్వామ్యంతో అమరా ఇన్స్టి ట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల స్థాపించారు. కళాశాల స్థాపించిన అణతీకాలంలోనే ఉమ్మడి గుంటూరు జిల్లాలో మంచి గుర్తింపు లభించింది. కళాశాలలో విద్యనభ్యసించిన విద్యా ర్థులు స్థానాల్లో స్థిరపడ్డట్లు సమాచారం. భాగస్వాము లలావాదేవీలలో నేపథ్యంలో కళా శాల ఏర్పాటుకు బ్యాంక్ నుండి తీసు కున్న రూ కోట్ల రూపాయల రుణం చెల్లించక పోవడంతో కొన్నేళ్ల క్రితం కళాశాలను బ్యాంకు సీజ్ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ఏర్పడ్డ ఆర్థిక ఇబ్బం దులతో ఆత్మహత్యాయత్నం చేసి ఉం టాడని కుటుంబ సభ్యులు అను మానం వ్యక్తం చేస్తు న్నారు. వెంకటేశ్వరరావుకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు సమాచారం.

పద్మశాలి సంఘం నాయకులు వెంకటేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-మంగళగిరి: పట్టణ పద్మశాలి సంఘానికి సుదీర్ఘ కాలంగా పనిచేసిన మంద్రు వెంకటేశ్వరరావు (86) సోమవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వెంకటేశ్వరావు భౌతిక కాయాన్ని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, పద్మశాలి సంఘం నాయకులు సిహెచ్ కనకయ్య, డి.కుబేర్ స్వామి, రామనాథం పూర్ణ చంద్రరావు, ఎం.వెంకటేశ్వరావు, డి. మోహన్, పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబసభ్యులకు సానుభూతి తెలియజేశారు.

గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మేయర్ మనోహర్ నాయుడు

నివాళులర్పిస్తున్న జెసి, ఇతర జిల్లా అధికారులు

ప్రజాశక్తి-గుంటూరు

అహింస అనే ఆయుధంతో దేశానికి జాతిపిత మహాత్మాగాంధీ స్వాతంత్ర్యాన్ని సాధించారని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు అన్నారు. మహాత్మా గాంధీ 75 వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసీ పి.రాజశేఖర్‌తో కలిసి స్థానిక జిన్నాటవర్ వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మద్యపానం, అంటరానితనం, జాత్యహంకారం వంటి దురాగతాలపై గాంధీ ఎంతగానో పోరాటం చేశారని తెలిపారు. క్విట్ ఇండియా, సహాయ నిరాకరణ వంటి గొప్ప ఉద్యమాలను నడిపి, ప్రజల్ని చైతన్యవంతం చేశారన్నారు. నేటి యువత కూడా గాంధీ మార్గంలో నడవాలని కోరారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఎంతో మందికి స్ఫూర్తి ప్రదాత అని, భారతీయులలో ప్రతి ఒక్కరిలో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చారని తెలియచేశారు. స్వాతంత్ర్య సాధనకోసం ఎన్నో సార్లు జైలు పాలైనా మొక్కవోని ధైర్యంతో అహింసా పద్ధతిలో స్వాతంత్ర్యం సాధించారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఖాజా మొహిద్దీన్ చిష్టి, పోలవరపు జ్యోతి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ చిత్రపటానికి కలె క్టరేట్‌లోని వీసీ హాల్‌లో సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, డిఆర్ఓ కె.చంద్రశేఖర రావు పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. జెసి మాట్లాడుతూ అహింసా విధానంతో ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చని నిరూపించిన మహానేత మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజి ఆశించిన శాంతి, సత్యం, సామరస్యాన్ని కాపాడుకోవటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. డిఆర్‌డిఎ పీడీ హరిహరనాథ్, హౌసింగ్ పీడీ సాయినాథ కుమార్, డిపిఒ కేశవరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిడి మధుసూదన రావు, ఆర్అండ్‌బి ఎస్ఇ నిర్మల, డిఎంహెచ్ఓ డాక్టర్ హనుమంతరావు, డిటిసి షేక్ కరీం, జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పనుల్లేక.. కౌలు రాక బతికేదెలా..?

ప్రజాశక్తి - తుళ్లూరు

తుళ్లూరు సిఆర్‌డిఎ కార్యాలయం వద్ద అసైన్డ్ రైతుల ధర్నా అనంతరం వినతి పత్రం ఇస్తున్న రైతులు

వ్యవసాయ పనులు లేక..కౌలు రాక ..ఎలా బతకాలంటూ..' రాజధాని ప్రాంతం తుళ్లూరుకు చెందిన అసైన్డ్ రైతులైన దళితులు వాపోయారు. తక్షణమే కౌలు చెల్లించాలని స్థానిక సి ఆర్ డి ఎ కార్యాలయం వద్ద సోమవారం మరోసారి నిరసన తెలిపారు. అధికారులకు వినతిపత్రం అందజేశారు.రాజధాని నిర్మాణం నిలిచి పోవడంతో పనులు లేకుండా పోయాయని, కౌలు సొమ్ము కూడా అందక కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్నామని అసైన్డ్ రైతులు అవేదన వ్యక్తంచేశారు. ఒక పక్క వద్ధాప్యం.. రోగాలు.. ఆదుకునే వాళ్ళు లేక బతుకు దుర్భరంగా మారిందని వద్దులైన మహిళలు కన్నీటి పర్యంతమయ్యారు. అసైన్డ్ భూముల వ్యవహారంలో అవక తవకలు జరిగాయంటూ ఏళ్ల తరబడి విచారణ పేరుతో కౌలు చెల్లించక పోవడం దారుణమని అసైన్డ్ రైతులు జె ఏడుకొండలు, మేరిగ నాగేశ్వరరావు, మోహన్ రావు, అంకం సువర్ణ కమల ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రతి ఏటా మే.. జూన్ లో కౌలు ఇవ్వాలి.. ఇప్పటి వరకు ఇవ్వలేదు.. మరో నాలుగు నెలలు గడిస్తే రెండేళ్లు పూర్తవుతాయని, అయినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుకూడా లేదన్నారు. రాజధానిలో ఉంటున్న ముఖ్యమంత్రికి ఇక్కడి దళితుల గోడు వినబడడం లేదా..అని ప్రశ్నించారు. తుళ్లూరు ప్రాంతంలోని మెట్ట అసైన్డ్ భూముల్లో ఎలాంటి అవకత వకలు జరగలేదని, తక్షణమే కౌలు చెల్లించాలని కోరారు.

ప్రభుత్వం మా గోడు పట్టించు కోవాలి

నేలపాటి పాప, అసైన్డ్ రైతు, తుళ్లూరు

'ఉన్న కొద్దిపాటి అసైన్డ్ భూమిని ప్రభుత్వానికి ఇచ్చాం.. ఇటీవల నా భర్తకు పక్షవాతం వచ్చింది. రోజువారీ జీవనం కోసం నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది.కౌలు సొమ్ము ఆసరాగా ఉంటుందని ఆశ పడితే ప్రభుత్వం మొండి చెయ్యి చూపుతోందని స్థానిక దళితవాడకు చెందిన నేలపాటి పాప అనే 70ఏళ్ల వద్దురాలు ఆవేదన వ్యక్తం చేసింది.

వృద్ధులమనే కనికరం కూడా లేదా..!

కంతేటి నాగేంద్రం, అసైన్డ్ రైతు, దళితవాడ, తుళ్లూరు

కౌలు చెల్లించాలని ఈ నెల 23న విజయవాడ సిఆర్‌డిఎ కార్యాలయంకు వెళ్లి మా బాధలు చెప్పుకున్నాం. 24న తుళ్లూరు సిఆర్‌డిఎ కార్యాలయంలో వినతి పత్రం ఇచ్చాం. వద్దాప్యంలో కార్యాలయాల చుట్టూ తిరుగు తున్నాం. వృద్ధులమనే కనికరం కూడా లేదా. ప్రభుత్వం ఇప్పటికైనా మా గురించి పట్టించు కోవాలి. మా భూములపై ఎలాంటి వివాదాలు, ఫిర్యాదులు లేవు. తక్షణమే కౌలు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం.

చెక్కును అందచేస్తున్న కమిషనర్

కార్మికుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియో చెక్కులు

ప్రజాశక్తి-గుంటూరు

నగరపాలక సంస్థలో కార్మికులకు అండగా ఉంటామని, కార్మికులకు అందాల్సిన పరిహారాలు వెంటనే అందిచడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నగర నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. ఇటీవల మరణించిన ఇంజినీరింగ్ కార్మికుల కుటుంబ సభ్యులకు సోమవారం కమిషనర్ ఛాంబర్‌లో ఎక్స్ గ్రేషియా చెక్ లను కమిషనర్ అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు జిఎంసి అండగా ఉంటుందన్నారు.ఇంజినీరింగ్ విభాగంలో అప్కాస్ విధానంలో విధులు నిర్వహిస్తూ మరణించిన డి.కష్ణారెడ్డి (రూ.2.15 లక్షలు), బి.లక్ష్మీభాయి (రూ.2లక్షలు), ఎస్.కె. అమీనా (రూ.2 లక్షలు) కుటుంబ సభ్యులకు చెక్కులను అందించారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

మండలంలోని అబ్బినేని గుంటపాలెం, గోగులమూడి గ్రామాల్లో సోమవారం పేకాట స్థావరాలపై దాడిచేసి జూదమాడుతున్న 9మందిని అదుపులోకి తీసుకున్నామని పెదనందిపాడు ఎస్ఐ అబ్దుల్‌రహమాన్ తెలిపారు. వారి వద్ద నుండి రూ.4,150 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : పొన్నూరు పట్టణం లోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద పేకాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నామని పొన్నూరు సిఐ ఎం బాబి తెలిపారు. వారి వద్ద నుండి రూ.1200 స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

జంతుహింస నిరోధక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, తదితరులు

జిల్లా జంతు హింస నిరోధక చట్టాలు సక్రమంగా అమలు జరిగేలా మున్సిపల్, పశుసంవర్ధక, పోలీస్ శాఖలు సమన్వయంతో ప్రత్యేక దృష్టి పెట్టి పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా జంతు హింస నివారణ సంఘం (ఎస్ పీ సీ ఏ) , యానిమల్ బర్త్ కంట్రోల్ జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న జంతు హింస నివారణ సంఘ సభ్యులు తెలిపిన పలు అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పెంపుడు జంతువులను విక్రయించే దుకాణాల వివరాలను సేకరించి, వాటిని రిజిస్ట్రేషన్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ , పంచాయితీ అధికారులకు సూచించారు. స్థానిక సంస్థల్లో ప్రతి నెల ఎస్‌పీసీఏ కమిటీ సమావేశాలు సక్రమంగా నిర్వహించాలన్నారు. అనధికారికంగా జంతు వధలు జరగకుండా మున్సిపల్ అధికారులు పోలీస్ శాఖ సహకారంతో నిరంతరం దాడులు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. విద్యార్థులతో యానిమల్ వెల్ఫేర్ క్లబ్‌లను ప్రతి విద్యాసంస్థల్లో ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థల్లో, తెనాలి, పొన్నూరులో గాడిదలను వధించకుండా, వాటి మాంసం విక్రయాలు జరగకుండా మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. చికెన్, మటన్ విక్రయాలు చేసే దుకాణాలు లెసెన్స్ తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. గుంటూరు నగరపాలక సంస్థలో వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ అపరేషన్లు పశుసంవర్ధ శాఖ సహకారంతో మున్సిపల్ అధికారులు వెంటనే ప్రారంభించాలన్నారు. జంతు సంరక్షణ చట్టాలపై హ్యూమన్ సోసైటీ ఇంటర్నేషన్ సంస్థ వారు రూపొందించిన ప్రచార పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి జెపీ వెంకటేశ్వర్లు, జిల్లా ఉప రవాణా కమిషనర్ కరీమ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలతో యువకుల హల్‌చల్

ప్రజాశక్తి-తాడేపల్లి

మద్యం ఫుల్‌గా సేవించి ద్విచక్రవాహనాలపై యువకులు హల్‌చల్ చేసిన సంఘటన పెనుమాక - ఉండవల్లి మధ్య అమరావతి రహదారిపై సోమవారం జరిగింది. దీంతో, ఆ మార్గంలో వాహనాలు నడిపే పలువురు భయభ్రాంతులకు గురయ్యారు. ఇంతలోనే ద్విచక్రవాహనాలపై ఒకదాని వెంట ఒకటి వస్తున్న యువకులు మరో రెండు వాహనాలను ఢీ కొట్టారు. దీంతో, అవతలి ఇద్దరి వ్యక్తులకు తీవ్రగాయాల య్యాయి. గాయపడిన ముగ్గురిని స్థానికులు 108 వాహనంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. గాయపడ్డవారిలో ఒక యువతికి కూడా గాయలైనట్లు తెలుస్తోంది. ప్రమాదాలకు గురైన వాహనాలను తాడేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - నరసరావుపేట

రైలు రావడాన్ని గమనించి కూడా పట్టాలు దాటాలని ప్రయత్నించిన వ్యక్తి రైలు ఢీకొని మతి చెందిన ఘటన పట్టణంలోని చిత్రాలయా సినిమా థియేటర్ సమీపంలో చోటుచేసుకుంది. మండలం లోని అగ్రహారం గ్రామానికి చెందిన తన్నీరు ప్రసాద్ వ్యక్తిగత పనులపై నరసరావుపేట వచ్చి రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. స్పందించిన స్థానికులు రైల్వే పోలీసులకు సమాచారం అందజేశారు. రైల్వే పోలీసులు వచ్చే లోగా ఆ మార్గంలో వెళుతున్న కొన్ని రైళ్ల మతదేహం పైగా పోవడం గమనించిన స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎట్టకేలకు వచ్చిన పోలీసులు మతదేహాన్ని ఏరియా ఆస్పత్రి శవాగారానికి తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్.ఐ సుబ్బారావు తెలిపారు.

గుంతలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి -మేడికొండూరు : మద్యం మత్తులో గుంటలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. ఫిరంగిపురం మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన షేక్ నజీర్60) ఉపాధి కోసం పేరేచర్ల టైలరింగ్ పనిచేసేం దుకు వస్తుంటాడు. ఆదివారం సాయంత్రం పేరేచర్ల జంక్షన్ నుండి గ్రామానికి వెళ్లే కాలువ కట్ట వద్ద దిమ్మెపై కూర్చుని మద్యం సేవించి అదుపుతప్పి పక్కనే ఉన్న గుంటలో పడిపోయాడు. రాత్రి కావడంతో అతనిని ఎవరు గమనించలేదు. సోమవారం స్థానికులు కాలువ గడ్డపై వెళుతున్న కొందరు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి అచ్చంపేట

అచ్చంపేట మండలం పరిధిలోని మాదిపాడు గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదంలో చల్ల గిరిగా గ్రామానికి చెందిన దోగిపర్తి సుబ్బయ్య(70) మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సుబ్బయ్య మాదిపాడు గ్రామంలో గతంలో పురుగుల మందుల వ్యాపారం చేసేవాడు. కొంతకాలంగా షాపు తీసివేసి రావలసిన బాకీల నిమిత్తం మాదిపాడు వెళ్ళాడు. ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో మార్గం మధ్యలో ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలై తీవ్ర రక్తస్రావంతో సంఘటనా స్థలంలో మృతి చెందాడు. ప్రమాదంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం నల్గొండ జిల్లాకు చెందిన వారిగా గుర్తించారు. వారికి కూడా గాయాలు కావడంతో 108 అంబులెన్స్ ద్వారా సత్తనపల్లి మెరుగైన వైద్యం కోసం తరలించారు. అచ్చంపేట ఎస్ ఐ కే రవీంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం షాపులో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - నాదెండ్ల

ప్రభుత్వ మద్యం దుకాణంలో అగ్ని ప్రమాదం సంభవించి సుమారు రూ.70 లక్షల మద్యం దగ్ధం అయ్యింది. ఈ సంఘటన మండలంలో సాతులూరులో సోమవారం చోటు చేసుకుంది. చిలకలూరిపేట ఫైర్ సిబ్బంది తెలిపిన వివరాలు ప్రకారం సాతులూరు ప్రభుత్వ మద్యం షాప్‌లో విద్యుత్ సర్క్యూట్ వలన మంటలు ఏర్పడినట్లు సమాచారం అందడంతో చిలకలూరిపేట ఫైర్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. కాలిపోగా మిగిలి ఉన్న మద్యాన్ని బయటకు తీసినట్లు వారు తెలిపారు

CHANGE OF NAME

I, RAGA SUDHA MACHABATHUNI (Old Name) W/o RAVI TIKKA, Resident of H.No. 84-3-131, Adapa Bazar, Mahalakshmi Temple Road, R Agraharam, Guntur-522004. I Changed my name to **RAGA SUDHA TIKKA,** Henceforth, I will be known as **RAGA SUDHA TIKKA.**

IN THE COURT OF THE IV ADDL. CITY CIVIL JUDGE AT BANGALORE

O.S. No. 25404 OF 2019

(CCH.No. 21)

PLAINTIFF: FABCRAFT INTERNATIONAL LLP

-Vs-

RESPONDENT: 1. V.V. NAIDU

To, **1. V.V. NAIDU,** Proprietor of V2 Life Style No.6-9-9/1, Arundelpet, GUNTUR-522002. A.P

SUMMONS

UNDER ORDER V Rule 20 (A) C.P.C.

Whereas, the Plaintiff have instituted/filed the above suit for the recovery of money for a sum of Rs.2,56,411/- with court cost and interest at the rate of 18% p.a. and other reliefs as this Hon'ble court deem fit in the circumstances of the case. You are hereby caused to appear in this court IV ADDL. CCH-21 in person or by pleader, duly instructed and able to answer all material questions relating to the case on **17.02.2023 at 11.00 AM** to answer the said claim.

Take summon that, in default of your absence on the day above mentioned the case will be heard and determined in your absence.

Given under my hand and seal of this court on this 17.01.2023.

By Order of the Court, Deputy Registrar, City Civil Court, Bangalore.

K. Shankaranarayana, Advocate
No. 38, "Chaitra Ganga" 1st Cross, TaTasilk Farm, JNR, Bangalore - 70.

కోర్టు వేటం ప్రకటన

ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, తెనాలి

ఇ.పి.నెం. 14/2018 ఓ.యస్.నెం.81/15

బిట్వీన్:

దావులూరు కృష్ణప్రసాద్ ...డి.హెచ్.ఆర్.

ఎదిరి

చెట్టుపల్లి వెంకటేశ్వరరావు మరియు ముగ్గురు ...జె.డి.ఆర్స్

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూలు ధాఖలా ఆస్తికి కోర్టు వారు ది.14-02-2023న బహిరంగ వేలం జరిపెదరు. కావున ఆస్తికి గల వారు ది.14-02-2023న ఉదయం 10.30.ని॥లకుపైన పేర్కొన్న న్యాయస్థానంలో హాజరుకాబడి దిగువ షెడ్యూలు స్థిరాస్తి బహిరంగ వేలంలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

గుంటూరు డి., తెనాలి ఆర్.డి., అమర్తలూరు మండలం, అమర్తలూరు గ్రామ పంచాయితీ ఏరియా, అమర్తలూరు గ్రామ డి.నెం. 611, మింజుమలై ఎ.70.0 సెంట్లు, డోరు నెం. 6-171 కు దగ్గర

హద్దులు:-

తూర్పు: చెట్టుపల్లి వెంకట కృష్ణమూర్తి గారి స్థలం హద్దు చ.అ. 24.0, **దక్షణం:** వేజెండ్ల శివవలింగయ్య గారి స్థలం హద్దు: చ.అ. 45.6లు, **పడమర:** వేజెండ్ల పున్నారావు గారి స్థలం హద్దు చ.అ. 24.0, **ఉత్తరం:** పాగోలు వెంకటేశ్వరరావు మరియు పాగోలు కోటేశ్వరరావు గార్ల స్థలం హద్దు చ.అ. 45.6, ఈ నాలుగు హద్దులు మద్యగల చ.గజాలు. 121.330లు ఖాళీ నివేశన స్థలము.

అమీనా వాల్యూ: రూ.2,50,000/-

డి.హెచ్.ఆర్. వాల్యూ **రూ.2,00,000/-**

జె.డి.ఆర్. వాల్యూ దాఖలు చేయలేదు

ఇ.సి.తాలూకా అన్యాక్రాంతములు లేవు

వేలం తేది: 14-02-2023

ఫరదర్ హియరింగ్: 21-02-2023

శ్రీకోర్టు వారి ఉత్తర్వులతో

నన్నపనేని మాధవరావు

డిహెచ్‌ఆర్ తరుపు న్యాయవాది

తెనాలి, గుంటూరు జిల్లా.

కామయ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

సిపిఎం సభ్యులు ఇండ్ల కామయ్య మృతి

ప్రజాశక్తి - ముప్పాళ్ల

సిపిఎం సభ్యులు ఇండ్ల కామయ్య (98) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన భౌతికకాయాన్ని ఆ పార్టీ నాయకులు సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడుతూ కామయ్య 1960 నుంచి పార్టీలో కొనసాగుతున్నారని చెప్పారు. పేద కుటుంబంలో పుట్టిన ఆయన కళాకారునిగా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు కృషి చేశారని, ప్రజానాట్య మండలి అభ్యున్నతికి పాటుపడ్డారని చెప్పారు. పాటలు పాడుతూ ప్రజలను ఉత్సాహపరి చేవారన్నారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో సిపిఎం గ్రామ కార్యదర్శి ఎన్.సాంబశివరావు, టి.మస్తాన్‌రావు, ఐ.పెద్దిరెడ్డి, ఐ.శ్రీను, కె.ప్రభాకర్, పి.ప్రకాశరావు పాల్గొన్నారు.

జట్టు సభ్యులతో కళాశాల యాజమాన్యం

క్రాస్‌కంట్రీ పోటీల్లో 'కృష్ణవేణి' విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి - నరసరావుపేట

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల పరుగు (క్రాస్ కంట్రీ) పోటీల్లో తమ కళాశాల విద్యార్థినులు ద్వితీయ స్థానం సాధించారని నరసరావుపేట కృష్ణవేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. బాపట్ల జిల్లా చీరాలలోని యార్లగడ్డ అన్నపూర్ణమ్మ డిగ్రీ కళాశాలలో ఈనెల 28, 29 తేదీల్లో నిర్వహించిన పోటీల్లో తమ కళాశాల విద్యార్థిని ఎ.లక్ష్మి సునీత అత్యుత్తమ ప్రదర్శనతో జట్టు రెండో స్థానంలో నిలిచినట్లు చెప్పారు. జట్టు సభ్యులు జి.సాయిప్రియ, ఎన్.లక్ష్మి, ఎం.శ్రావణి, కె.విశాలాక్షి, వి.వెంకటరమణను అభినందించారు. కార్యక్రమంలో పీడీ ఈదర ఆదిబాబు, ఇన్‌ఛార్జి పీడీ తిరుపతిరావు, కో-ఆర్డినేటర్లు మహమ్మద్, షేక్ షకీల పాల్గొన్నారు.

వైద్యారోగ్య శాఖ ఉద్యోగుల సమస్యలపై వినతి

ప్రజాశక్తి - నరసరావుపేట : వైద్యారోగ్య శాఖలో పని చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని దళిత బహుజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు జి.రమేష్ కుమార్, సమితి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి.సురేష్ కోరారు. ఈ మేరకు ఆ శాఖ ప్రధాన కార్యదర్శి ఎమ్‌టి.కృష్ణబాబును రాష్ట్ర సచివాలయంలో సోమవారం కలిసి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సమితి గుంటూరు జిల్లా అధ్యక్షులు కె.ప్రసన్నకుమార్, కిరణ్‌కుమార్, నాగేశ్వరావు పాల్గొన్నారు.



చిలకలూరిపేట, నార్నెపాడు, పిడుగురాళ్లలో నిరసనలు

గాంధీ విగ్రహాల వద్ద నల్ల రిబ్బన్లతో నిరసన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

జీవో 1ని రద్దు చేయాలని, గాంధేయ విలువలను కాపాడుకోవాలని సిఐటియు, సిపిఎం నాయకులు అన్నారు. ఈ మేరకు గాంధీ విగ్రహాల వద్ద నల్ల రిబ్బన్లతో సోమవారం నిరసనలు తెలిపారు. ఇందులో భాగంగా **పిడుగురాళ్లలోని** ఐలాండ్ సెంటర్లో నల్లకు నల్ల రిబ్బన్లతో సిఐటియు నాయకులు నిరస తెలిపారు. మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కులైన నిరసనలపై ఉక్కుపాదం మోపేలా ప్రభుత్వం జీవో తెచ్చిందన్నారు. గాంధీని చంపిన వారే ఈరోజు దేశాన్ని పరిపాలించడం సిగ్గుచేటని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. దేశాన్ని మత రాజ్యాంగా చేయాలనే ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి కుట్రలను తిప్పికొట్టాలని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నాయకులు షేక్ బాబు, సిహెచ్ ముక్కంటి, బి.బాబు, బద్రి, పిచ్చిరెడ్డి పాల్గొన్నారు. **ముప్పాళ్ల** మండలం నార్నెపాడులో గాంధీజీ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. మండల కార్యదర్శి జి.బాలకృష్ణ మాట్లాడారు. ఎన్.సాంబశివరావు, టి.మస్తాన్‌రావు, ఐ.పెద్దిరెడ్డి, ఐ.శ్రీను, పి.ప్రకాశరావు పాల్గొన్నారు. **చిలకలూరిపేట** మార్కెట్ సెంటర్‌లోని గాంధీ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. పి.రాజు, ఎస్.బాబు, బి.కోటనాయక్, షేక్ సుభాని పాల్గొన్నారు.

విద్యార్థినులకు సిపిఎం, టిడిపి పరామర్శ

విద్యార్థినులతో మాట్లాడుతున్న మహేష్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

ఫుడ్ పాయిజన్ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ డిమాండ్ చేశారు. సత్తెనపల్లి ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న రామకృష్ణాపురం గురుకుల పాఠశాల విద్యార్థినులను ఆయన డివైఎఫ్ఐ నాయకులు జె.రాజ్‌కుమార్‌తో కలిసి సోమవారం పరామర్శించారు. ఈ ఘటనతోపాటు పాఠశాలలలో పరిస్థితులపై విద్యార్థినులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలనూ సందర్శించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పాఠశాలలో తాగునీటి సదుపాయం సరిగా లేకపోవడంతో వాటర్ ప్లాంట్ నుండి బక్కెట్లలో తెచ్చుకుని తాగాల్సి వస్తోందతని, మరుగుదొడ్లను సరిగా శుభ్రం చేయడం లేదని, వాటర్ ట్యాంకులను ఏళ్లతరబడి శుభ్రం చేయలేదని అన్నారు. ఈ కారణం వల్ల నీరు రంగుమారుతున్నాయని చెప్పారు. విద్యార్థులకు భోజనం వండేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదని, అత్యవసర మందులు సైతం అందుబాటులో లేవని చెప్పారు. వీటన్నింటిపై అదికారులు విచారణ చేపట్టాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

వసతులపై ప్రభుత్వ నిర్లక్ష్యం : టిడిపి

బాధిత విద్యార్థినులను టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, సిబ్బందిని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సదుపాయాల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం, చిన్నచూపు వల్లే ఇలాంటి ఘటనలని మండిపడ్డారు. సంపాదన మీద ఉన్న ధ్యాస పాఠశాలలపై చూపటం లేదన్నారు. పాఠశాలలో 550 మంది చదువుతున్నారని, ఆ పాఠశాలకు పేరెంట్స్ కమిటీ ఉన్నప్పటికీ వారి సూచనలు పెడచెవిన పెట్టడం వల్ల ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. ఇప్పటికీ గురుకుల పాఠశాలలో చాలామంది విద్యార్థులు అస్వస్థతో ఇబ్బందులు పడుతున్నారని, కనీసం తల్లిదండ్రులను కూడా లోనికి రానివ్వడం లేదని ఆగ్రహం వెలిబుచ్చారు.

ఆస్పత్రిలో విద్యార్థినులను పరామర్శిస్తున్న జీవీ ఆంజనేయులు, వైవి ఆంజనేయులు

తిరునాళ్ల సందర్శకులకు తక్కువ ధరకే మొక్కలు

- నర్సరీల ఆదాయంతో మరిన్ని నర్సరీలు
- కోటప్పకొండలో పచ్చదనాన్ని మరింత పెంచుతాం
- జిల్లా అటవీ శాఖాధికారి ఎన్.రామచంద్రరావు

ప్రజాశక్తి - నరసరావుపేట

కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే సందర్శకులకు మొక్కలను తక్కువ ధరకే ఇస్తామని జిల్లా అటవీ శాఖాధికారి ఎన్.రామచంద్రరావు అన్నారు. ఆటవీ శాఖ ఆధ్వర్యంలో కోటప్పకొండ వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను సోమవారం పరిశీలించిన ఆయన మాట్లాడుతూ కోటప్పకొండ ప్రాంతంలో పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో పాత కోటయ్య స్వామి గుడి వద్ద నుండి పాప వినాశనం గుడి మీదుగా నరసరావుపేట కోటప్పకొండ రోడ్డు నందు గల అటవీ శాఖ నిర్వహించే నర్సరీ వరకు కాలినడక మార్గం 5 కిలో మీటర్లకు పైగా ఉన్న మార్గాన్ని ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పేలా కృషి చేస్తామన్నారు. ఘాట్ రోడ్డుకు ఇరువైపులా గల మొక్కలను ట్రిమ్ చేసి తిరునాళ్లకు సందర్శకుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. తిరునాళ్లను దృష్టిలో పెట్టుకుని కోటప్పకొండ వద్దగల గల నర్సరీలో 50 వేలకు పైగా తులసి, మారేడు, ఉసిరి తదితర మొక్కలను పెంచుతున్నామని చెప్పారు. వీటిని సందర్శకులకు తిరునాళ్ల సందర్భంగా తక్కువ ధరకు విక్రయిస్తామన్నారు. నర్సరీల నిర్వహణ ద్వారా వచ్చిన ఆదాయాన్ని మరిన్ని నర్సరీల ఏర్పాటుకు వినియోగిస్తామని తెలిపారు. అనంతరం కోటప్ప కొండ ఎకో టూరిజం పార్క్ పరిధిలోని గల పలు ప్రాంతాలను పరిశీలించి చేపట్టాల్సిన పనులపై అటవీ క్షేత్ర అధికారి సయ్యద్ హుస్సేన్‌తో చర్చించారు.

అటవీ పరిసరాలు పరిశీలిస్తున్న జిల్లా అటవీ శాఖ అధికారి రామచంద్రరావు

ప్రథమ చికిత్స కిట్లు పంపిణీ చేస్తున్న జెడ్‌పి సిఇఒ

ఒక్కరి ప్రాణం కాపాడినా లక్ష్యం నెరవేరినట్లే

ఆపదమిత్రలకు శిక్షణలో జెడ్‌పి సిఇఒ

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రథమ చికిత్స ద్వారా ప్రాణాలు కాపాడేందుకు వీలుంటుందని జెడ్‌పి సిఇఒ శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆపద మిత్రలకు 12 రోజులపాటు నిర్వహించిన శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఆపద మిత్రలుకు 12 కోటప్పకొండలోని స్టెప్ కార్యాలయంలో నిర్వహిస్తున్న శిక్షణ సోమవారం ముగిసింది. ఈ సందర్భంగా ఆపదమిత్రలకు ప్రథమ చికిత్స కిట్లను, ధ్రువపత్రాలను ముఖ్యఅతిథిగా హాజరైన జెడ్‌పి సిఇఒ అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిక్షణ పొందిన వారు ఆపద సమయాల్లో ఏ ఒక్కరి ప్రాణం కాపాడినా లక్ష్యం నెరవేరినట్లేనన్నారు. శిక్షణకు సహకరించిన రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ కంజుల జగన్మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిపిఒ విజయభాస్కర్‌రెడ్డి, నరసరావుపేట, నకరికల్లు ఎంపిడిఒలు శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, ఇఒపిఆర్‌డి విజయకుమార్, ఆర్.నాగేశ్వరావు, పి.నాగేశ్వరరావు, కెవి శివప్రసాద్, మస్తాన్‌వలి, స్వర్ణలత, శ్యామ్, దాసు, సూరిబాబు పాల్గొన్నారు.

జీవో 1 రద్దు చేయాలని మహాత్మా గాంధీ విగ్రహాల వద్ద నిరసన

దుగ్గిరాలలో

పెదకాకానిలో

తుళ్లూరులో

ప్రజాశక్తి-తాడేపల్లి :ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన జిఒ నంబర్ 1ను రద్దు చేయాలని సిపిఎం పట్టణ కారదర్శి వర్గ సభ్యులు కె.కరుణాకరరావు డిమాండ్ చేశారు. సోమవారం తాడేపల్లిలోని గౌడ సంఘం కళ్యాణ మంటపం వద్ద గల గాంధీ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం పట్టణ నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ రోడ్లపై బహిరంగ సభలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించరాదని ప్రభుత్వం జిఒ తీసుకురావడం దుర్మార్గమైనదని విమర్శించారు. ఈ జిఒ పాలకపక్షాలకు ఒకనీతి, ప్రతిపక్షాలకు మరోనీతి చెబుతుందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో ఎస్.ముత్యా లరావు, బి.దశరథరామిరెడ్డి, కె.మేరి, డి.విజయబాబు, బి.రామారావు, పి.రామచంద్ర రావు, ఎల్.సత్యం, టి. నాగేశ్వరరావు, ఎస్ కె బాషా, బి.గోపాలరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలి: స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ మార్కెట్ కాంప్లెక్స్‌వద్దన్ను గాంధీ విగ్రహం ముందు సిపిఎం బృందం నోటికి నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు ములకా శివసాంబిరెడ్డి, షేక్ హుస్సేన్‌వలి, కె.రవి కుమార్, ఎ.సాంబ శివరావు, టి.పాములు, ఎన్.హరి, ఎం.పోతురాజు, ఆర్.శ్రీనివాసరావు, షేక్ తాజుద్దీన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : నల్ల చట్టాలు తెచ్చి రాజ్యాంగం కల్పించిన హక్కులను తుంగలో తొక్కేందుకు ప్రయత్నిస్తున్న పాలకులకు తగిన గుణపాఠం చెప్పటమే మహాత్మా గాంధీకి అర్పించే నిజమైన నివాళి అని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి అన్నారు. సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తుళ్లూరులో మహాత్మ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నివాళు లర్పించారు. జీవో నెంబర్ 1 పేరుతో భావ ప్రకటన స్వేచ్ఛను, ప్రజాస్వామిక,ప్రాథమిక హక్కులను కాలరాచేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. తక్షణం రాష్ట్ర ప్రభుత్వం జీవో 1ని ఉపసంహ రించుకోవాలని కోరారు.ఈ సంధర్భంగా జీవో నెంబర్ 1 కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ సభ్యులు పేరం బాబురావు, నాయకులు కుంభ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -దుగ్గిరాల : జీవో నెంబర్ వన్ ను రద్దు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక శివాలయం సెంటర్ వద్ద నోటికి నల్ల రిబ్బన్ కట్టి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం స్థానిక పిహెచ్సి సెంటర్ కు గుర్తింపు ఇవ్వాలని 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని స్థానిక తాసిల్దార్ కే మల్లేశ్వరి కి అర్జీని సమర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి జట్టి బాలరాజు, నాయకులు వి సాంబశివరావు, ఎన్ యోగేశ్వరరావు, బి అమ్మిరెడ్డి బ్రహ్మేశ్వర రావు, ఎం నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో

పెదనందిపాడులో

తాడేపల్లిలో

కుంచనపల్లిలో

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ వన్ వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎం టి ఎం సి పరిధిలోని కుంచనపల్లి గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సిపిఎం నాయకులు జీవో నెంబర్ వన్ ఉపసంహరించుకోవాలని నిరసన చేపట్టారు. ముందుగా మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ వన్ ను అన్ని రాజకీయ పక్షాలు వ్యతిరేకిస్తున్నాయని అన్నారు. అనంతరం జీవో నెంబర్ వన్ ప్రతులను సిపిఎం నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో సిపిఎం కుంచనపల్లి గ్రామ శాఖ కార్యదర్శులు అమ్మిశెట్టి రంగారావు, కాజా వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు అమ్మిశెట్టి రామారావు, అమ్మిశెట్టి సుధాకర్, మాజీ సర్పంచ్ అమ్మిశెట్టి సాంబయ్య, ఎం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు: అప్రజాస్వామ్యకంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 1ను రద్దు చేయాలని కోరుతూ వామపక్ష మరియు ప్రజా సంఘ నాయకుల ఆధ్వర్యంలో పెదనందిపాడు లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, సిపిఎం మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు, నరిశెట్టి ఆచారి, ఏపీ రైతు సంఘం నాయకులు బండి శంకరయ్య, కొత్త వెంకటశివరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు కె బాబు ప్రసంగించారు. ముందుగా గాంధీజీ వర్ధంతి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - మంగళగిరి :రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ ఒకటి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మంగళగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గాలిగోపురం సెంటర్ల గల గాంధీ విగ్రహం వద్ద నల్ల రిబ్బన్లను కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా రద్దు చేసే వరకు ఉద్యమిస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యాదర్శి వర్గసభ్యులు ఎస్ ఎస్ చెంగయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, పట్టణ నాయకులు ఎం బాలాజీ, ఎస్ వెంకటేష్, ఎస్ గణేష్, కే ఏడుకొండలు, గోలి దుర్గాప్రసాద్, నల్ల పోతుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని : పెదకాకాని వై జంక్షన్ వద్ద గల గాంధీ విగ్రహం వద్ద సోమవారం సిపిఎం పెదకాకాని మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే సత్యనారాయణ, బి సాంబయ్య, బి బాబురావు, కే రాఘవయ్య, కే లక్ష్మి పాల్గొన్నారు.

చెక్కును అందచేస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

జిల్లాలో 9843 మందికి జగనన్న చేదోడు

ప్రజాశక్తి-గుంటూరు

వెనుకబడిన తరగతులకు చెందిన టైలరింగ్, రజక వత్తి, నాయి బ్రహ్మణ వత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారి ఆరికాభివద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న చేదోడు పథకం ద్వారా ప్రతి సంవత్సరం ప్రతి ఏటా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పల్నాడు జిల్లా, వినుకొండ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మూడో విడత జగనన్న చేదోడు నిధులు ఆన్లైన్ లో లబ్ధిదారులకు జమ చేసే కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్‌రావు వీక్షించారు. అనంతరం కలెక్టర్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో వరుసగా మూడో ఏడాది జగనన్న చేదోడు పథకం ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో షాపులు ఉన్న టైలరింగ్, రజక వత్తి, నాయి బ్రహ్మణులు 9843 మందికి రూ.10 వేల చొప్పున రూ. 9.84 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే, జిల్లా అధికారులకు లబ్దిదారులకు చెక్ అందచేశారు. కార్యక్రమంలో సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరక్టర్ మధుసూదనరావు, వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాల ప్రైస్ మానిటరింగ్ కమిటీ సమావేశం

ప్రజాశక్తి-గంటూరు :జిల్లా స్థాయి వ్యవసాయ యంత్ర పరికరాల ప్రైస్ మానిటరింగ్ కమిటీ సమావేశం జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి అధ్యక్షతన సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని డీఆర్సీ హాలులో జరిగింది. రాష్ట్ర వ్యవసాయ కమిషనరేట్ కార్యాలయంలో ఎంప్యానెల్ అయిన వ్యవసాయ యంత్రపరికరాలు తయారు చేసే 89 కంపెనీలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలకు సంబందించిన ధరల వివరాను సమావేంలో అందించారు. వీటిని సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి కమిటీ సభ్యులతో, కంపెనీల ప్రతినిధులతో చర్చించి దరలు అమోదం కోసం రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం కు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ధరలు నిర్ధారణ జరిగిన ఎజెన్సీలు జిల్లాలో 70 రైతు భరోసా కేంద్రాల పరిధిలో రైతులతో ఏర్పాటు చేసిన కస్టమ్ హైరింగ్ సెంటర్లకు ఇండెంట్ అందించిన వ్యవసాయ యంత్ర పరికరాలు 2023 మార్చి నాటికి అందించేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి సుజాత, వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ ఇంజనీరు డా. అశోక్ , ఏపీ అగ్రోస్ ప్రతినిధి ఈశ్వర్ చంద్, వ్యవసాయ యంత్ర పరికరాలు తయారు చేసే కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెసి రాకుమారి

సుందరయ్య నగర్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తాడేపల్లి

ఫస్ట్ ఓపెన్ కరాటే కుంగ్‌ఫూ రాష్ట్ర స్థాయి పోటీల్లో తాడేపల్లి పట్టణంలోని సుందరయ్యనగర్‌కు చెందిన టైగర్ పవర్ క్లబ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ నెల 29న కృష్ణా జిల్లా హనుమాన్ జంక్షన్‌లోని కాకాని కళ్యాణ మండపంలో జరిగిన టోర్నమెంట్‌లో సుందరయ్య నగర్ విద్యార్థులు సత్తా చాటారు. 26 జిల్లాల నుంచి మొత్తం 800 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. సుందరయ్యనగర్ విద్యార్థులు పెద్దపాటి బేబి భవ్యశ్రీ 63 కిలోల విభాగంలో ప్రథమ స్థానం సాధించగా, నంద్యాల వెంకట శాలిని -30 కిలోల విభాగంలో ప్రథమ స్థానం, కోనూరు వెంకట వర్షిణి 40 కిలోల విభాగంలో ప్రథమ స్థానం, పత్తేటి ఉదయ్‌కిరణ్ 35 కిలోల విభాగంలో ప్రథమస్థానం, దొంతా పవన్ శశాంక్ కుమార్ 40 కిలోల విభాగంలో ప్రథం స్థానం, సిహెచ్ దినేశ్వర్ 60 కిలోల విభాగంలో ప్రథమ స్థానం, ముంజేటి నరేంద్ర 35 కిలోల విభాగంలో ప్రథమ స్థానం, బంకాల రోహిత్ వెంకట్ కుమార్ 35 కిలోల విభాగంలో ప్రథమ స్థానం, బంకాల మౌర్య తేజ 45 కిలోల విభాగంలో ప్రథమ స్థానం సాధించారు. మహమ్మద్ ఎండి ఆస్రా పున్నీసా 63 కిలోల విభాగంలో ద్వితీయ స్థానం, ఎం. వర్షిణి వెంకట భవానీ 30 కిలోల విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన టైగర్ పవర్ క్లబ్ విద్యార్థులను కోచ్ విష్ణుమొలకల సంఘవి అభినందించారు.

పాడి రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించాలి

జొన్నా శివ శంకర రావు, రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు

ప్రజాశక్తి -తాడేపల్లి రూరల్

గ్రామీణ ప్రాంతాలలో పాడి పై ఆధారపడి జీవించే పాడి రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించాలని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర రావు అన్నారు. సోమవారం ఎంటి ఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో పాడి రైతుల సమస్యలు తెలుసుకునేందుకు రైతు నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. గ్రామంలోని వివిధ పాడి రైతులను పశుపోషణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శివ శంకరరావు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో వ్యవసాయ భూమి తగ్గి, పశు పోషణ కష్టమైందన్నారు. పశువుల పోషణకు కావలసిన దానా ఖర్చులు విపరీతంగా పెరిగాయని, ఒక్కొక్క పాడి గేదకు రోజుకు 300 రూపాయలు పాడి రైతులు ఖర్చు చేస్తున్నారని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పాడి రైతులకు ఒక్కో లీటరుకు నాలుగు రూపాయల బోనస్ అందడం లేదని ఆయన అన్నారు. అంతేకాకుండా పశు వులకు మేత, దాణా ఖర్చులు పెరగడం వలన పాడి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అదే విధంగా అనుకోకుండా పశువులకు వ్యాధులు సంభవించి చనిపోతే, 70 వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు పాడి రైతు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. పాడి పశువులకు భీమా ను చేయించి, పాడి రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, అమ్మిశెట్టి రంగారావు, పాడి రైతు రామిశెట్టి అంకమ్మ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత గాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి-మాచర్ల: జాతిపిత మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్, ఆవోపా, మహిళా, యువజన సంఘాల ఆధ్వర్యంలో పట్టణం లోని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహా రావు మాట్లాడుతూ నాడు అహింసా పద్ధతిలో దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీ పోరాడారని అన్నారు. నేటికి అహింసా ద్వారా, శాంతి యుతంగా హక్కులు సాధించుకోవచ్చునని అనేక సందర్భాల్లో రుజువైందని చెప్పారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పోలా శ్రీనివాస రావు, యార్డు వైస్ చైర్మన్ కొత్తమాసు పాండు రంగారావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక పార్క్ సెంటర్‌లో గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టరు యరమల రామచంద్రారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు పండ్లు, పాలు పంపిణి చేశారు. ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర జమ్ము కాశ్మీర్‌లో నేడు ముగిసిన నేపథ్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడు తున్నట్లు రామచంద్రారెడ్డి తెలిపారు. **చిలకలూరిపేట:** స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో గాంధీ వర్ధంతిని మున్సిపల్ చైర్మన్ రఫాని ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్థానిక పండరీపురంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పులారావు ఆధ్వర్యంలో జాతిపిత గాంధీ వర్ధంతి కార్యక్రమం జరిగింది. గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం, ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్ ఖాన్ అధ్యక్షత వహించారు. **అమరావతి:** అహింసా, సత్యగ్రహ సిద్ధాంతాలను అందించిన గాంధీ మార్గం అనుసరణీయమని, శాంతి,సామరస్యం కోసం ఉద్యమించిన గొప్ప వ్యక్తి అని జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్ అన్నారు. మండల కేంద్రమైన అమరావతిలో జన చైతన్య సమితి నైపుణ్యాభివృద్ధి శిక్షణా కేంద్రంలో గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. శిక్షకురాలు ఎన్.వెంకట్రావమ్మ పాల్గొన్నారు.

మాచర్లలో..

చిలకలూరిపేటలో..

అమరావతిలో..

ముప్పాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమం

కుష్టు వ్యాధి లక్షణాలపై అవగాహన

ప్రజాశక్తి - ముప్పాళ్ల

మండల కేంద్రంలోని ముప్పాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి లక్షణాలపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వ హించారు. ఆరోగ్య కేంద్ర వైద్యురాలు పి.రమాదేవి మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, ముక్కు దిబ్బడ,ముక్కు నుంచి రక్తం కారడం,కాళ్ళు, చేతులు తిమ్మిర్లు ఉండటం, చల్లని, లేదా వేడి వస్తువులను గుర్తించలేకపోవడం,తెలియకుండానే చేతులు,కాళ్ళలో బొబ్బలు రావడం వంటి లక్షణాలు ఉంటే తక్షణమే మీ పరిధిలోని ఆరోగ్య కార్యకర్తను సంప్రదించాలని తెలిపారు. ముందుగా మం డల వైద్య సిబ్బంది గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైద్యులు జయకృష్ణ, డిపిఎమ్ఒ పాపారావు, ఆరోగ్య పర్యవేక్షకులు పీటర్ డామియెన్,నాగమల్లేశ్వరరావు, జోస్పిన్ రాణి, భవానీ కుమారి,చంద్ర శేఖర్,ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థికి సాయం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

జాతీయ స్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీలకు ఎంపికైన యడ్లపాడు మండలం కొండవీడుకు చెందిన కట్టా నందప్రకాష్ (నిహాల్ బాబు) కు జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా ఆర్థికసాయం అందజేశారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఆ విద్యార్థికి రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. జాన్ సైదా మాట్లాడుతూ నందప్రకాష్ జాతీయ స్థాయి పోటీల్లో రాణించి, అంతర్జాతీయ స్థాయి పోటీ లకు ఎన్నిక కావాలని ఆకాంక్షించారు. జి.శ్రీనివాస రెడ్డి, ఎం.శేషిరెడ్డి, ఎన్.శ్రీకాంత్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పేద విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత

ప్రజాశక్తి - పెదకూరపాడు

బిటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న పెదకూరపాడుకు చెందిన పేద విద్యార్థి వెంకట నర సయ్యకు ల్యాప్‌టాప్ సోమవారం అందజేశారు. అతను తన విద్యాభ్యాసం కొనసాగించడానికి లాప్టాప్ అవసరమని గుర్తించిన గ్రామానికి చెందిన అర్తిమళ్ళ రాజశేఖర్ స్నేహితులు గౌతమ్ ప్రకాష్, హేమ, ఫణి,హేమంత్, సురేంద్రలు ల్యాప్‌టాప్ సమ కూర్చారు. కార్యక్రమంలో పెదకూరపాడు మండల టిడిపి అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్,గోపాల్,రఘు, గ్రామ టిడిపి అధ్యక్షులు సురేష్ పాల్గొన్నారు.



గొరిజావోలులో రైతులకు భూ హక్కు పత్రాలు పంపిణీ చేస్తున్న మంత్రి రజిని

రైతులకు శాశ్వత భూ హక్కు పత్రాలు

ప్రజాశక్తి-నాదెండ్ల

రైతులకు జగనన్న శాశ్వత భూ హక్కు పత్రాలను పంపిణీ చేసిన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని పంపిణీ చేశారు. మండలంలోని గొరిజావోలులో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఈ పత్రాలను పంపిణీ చేశారు. వైసిపి నాయకులు సింగారెడ్డి కోటిరెడ్డి, తహశీల్దార్ ఎవి రమణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు పొందిన వైద్యులకు సన్మానం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ప్రభుత్వ వైద్యశాలలో అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ మోజేష్ కుమార్, అసిస్టెంట్ డెంటిస్ట్ సర్జన్ డాక్టర్ బండ్ల భాగ్యలక్ష్మి లను హాస్పిటల్,108, 104 సిబ్బంది సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది శోభన్‌బాబు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం నాడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా వీరు ఉత్తమ వైద్యులుగా అవార్డులు అందు కున్నారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో 108 సిబ్బంది మాధవి, పైలెట్ రాము, పైలెట్ శివ నాగాంజనేయులు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

మాచర్ల, పిడుగురాళ్ళ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్‌లను సన్మానిస్తున్న వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ సభ్యులు

'ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి'

ప్రజాశక్తి - మాచర్ల

ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలోనే కాక రాజకీయ రంగంలోనూ ముందుండి ప్రజలకు సేవ చేయాలని మాచర్ల మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. సోమవారం స్థానిక కోదండ రామాలయంలో వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో మాచర్ల, పిడుగురాళ్ళ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్‌లు కొత్తమాసు పాండురంగారావు, వంకాయల రమేష్‌లు, డైరక్టర్లు ఆత్మకూరి నారాయణ, గోళ్ళ వెంకట బాల జనార్ధనరావు, పంతంగి అమర్, చీదెళ్ళ కృష్ణలను శాలువ, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పోలూరి నరసింహారావు, చెన్నకేశవరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో అఖిల భారత వాసవి సత్ర సము దాయాల సలహా మండలి సభ్యులు చిల్లంచర్ల సత్యనారాయణ, రాష్ట్ర నాయకురాలు నిడమనూరి లక్ష్మీ ప్రమీల, ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, మహిళా సంఘం నాయకులు కౌన్సిలర్ పోలా శ్రీనివాస రావు, కంభంపాటి అమర్, కంభంపాటి అనిల్ కుమార్, మేడా వెంకటలక్ష్మి, ఆవోపా అధ్యక్షులు జెవికెఎస్ ప్రసాద్, వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'ఓటమి భయంతో వైసిపి'

ప్రజాశక్తి- నరసరావుపేట

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్రకు లభిస్తున్న ఆదరణతో వైసిపికి ఓటమి భయం పట్టుకుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదల వాడ అరవిందబాబు అన్నారు. స్థానిక సతీష్ రోడ్డులో టిడిపి నాయకులతో కలిసి ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహిం చారు. చదలవాడ మాట్లాడుతూ నారా లోకేశ్‌ను విమర్శించే స్థాయి వైసిపి ఆర్థిక నేరగాళ్లకు, ఎమ్మెల్యేలకు లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వంపై ఏ మేరకు వ్యతిరేకత ఉందో లోకేశ్ పాదయాత్రలో తెలుస్తోందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పి.రాయన్న, పి.పెద్ద రాజు, దుర్గ గణేష్, కడియాల రమేష్, వి.సింహాద్రి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

బోరింగ్‌కు మరమ్మతు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

'ప్రజాశక్తి'లో 'నిరుపయోగంగా బోరింగ్ పంపు' అనే శీర్షికతో ప్రచురితమైన వార్తపై మున్సిపల్ కమి షనర్ సిహెచ్ గోవిందరావు స్పందించారు. నిరుపయోగంగా ఉన్న బోరింగ్ పంపును బాగు చేయించే నిమిత్తం సంబంధిత అధికారులను సోమ వారం పురమాయించారు. వారం, పది రోజుల్లో మరమ్మతు పనులు పూర్తవుతాయని చెప్పారు.

గాంధీ ఆదర్శాలను పాటించడమే నిజమైన నివాళి

జాతిపిత గాంధీకి ఘన నివాళులు


తెనాలిలో..

ప్రజాశక్తి- తెనాలిరూరల్: అహింసే ఆయుధంగా స్వాతంత్ర్య ఉద్యమాన్ని నడిపిన మహాత్మా గాంధీని స్మరించుకోవడం నిజమైన నివాళి అని తహశీల్దార్ కె.రవిబాబు అన్నారు. స్థానిక కార్యాలయంలో గాంధీ వర్ధంతి నిర్వహించారు. గాంధీ చిత్రపటా నికి అధికారులు నివాళులర్పించారు. కార్య క్రమంలో ఎంపిడిఒ ఎల్ విజయలక్ష్మణ్, డిటి హెనిప్రియ, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. **పెదనందిపాడు:**

ఫిరంగిపురంలో..

మండల పరిధిలోని వింజనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాంధీ చిత్రపటానికి పూల దండలు వేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్టియు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ సత్యము, అహింస గాంధీజీ నమ్మే సిద్ధాంత మూలాలని, సత్యాగ్రహము, సహాయ నిరాకరణ ఆయన ఆయుధాలని అన్నారు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడికి, మురికి వాడలు శుభ్రం చేసి అన్ని కులాలు, అన్ని మతాలు ఒక్కటే అని చాటి చెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అని కొని యాడారు. గాంధీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని సూచిం చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు డి.కల్యాణి జయలూక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. **మంగళగిరి:** స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి పార్టీ ఇన్‌చార్జి షేక్ సలీం, నాయకులు పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం దేవస్థానం సెంటర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి కూడా నాయకులు పూలమాల వేసి నివాళు లర్పించారు. కాంగ్రెస్ పట్టణాధ్యక్షులు జి. నాగకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నియోజవర్గ టిడిపి కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. టిడిపి నాయకులు పి.శ్రీనివాసరావు, వి. విలియం, టి.పార్థ సారది తదితరులు పాల్గొన్నారు. మం గళగిరి ఎపి ఎస్పి ఆరవ బెటాలియన్‌లో గాంధీ చిత్రపటానికి కమాండెంట్ కెఎస్-ఎస్‌వి సుబ్బారెడ్డి పూలమాల వేసి నివాళు లర్పించారు. అడిషనల్ కమాండెంట్

దుగ్గిరాలలో..

ఈఎస్సీ సాయి ప్రసాద్, బెటాలియన్ సిబ్బంది పాల్గొన్నారు. **దుగ్గిరాల:** స్థానిక శివాలయం సెంటర్‌లో, రైలుపేటలోని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి

పెదనందిపాడులో..

ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు, మండల పార్టీ అధ్యక్షులు కేశంనేని శ్రీ అనిత తదితరులు పాల్గొన్నారు. **ఫిరంగిపురం:** మండలంలోని పొనుగుపాడులో గాంధీ చిత్రపటానికి గ్రామ పెద్దలు పాతురు సూర్యనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రజా ఉద్యమాలను అణిచివేసే జిఒ నంబర్ 1ను రద్దు చేయాలని కోరుతూ రైతు సంఘాలు కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో నల్లగుడ్డల మూతికి కట్టుకొని నిరసన తెలిపారు. సిఐ టియు, సిపిఎం మండల కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, రైతు సంఘం నాయకులు వై. నాగేశ్వరరావు, జి వి రావు, టి.వెంకయ్య, కె.శ్రీనివాస్, వి.కోటిలింగయ్య, కె.కోటేశ్వరరావు పాల్గొన్నారు. **మేడికొండూరు:** మండలంలో ని విసదల అడ్డరోడ్డు వద్ద గల ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో అమరవీరుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలువురు అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు

ఎన్నారై ఇంజనీరింగ్‌లో..

అర్పించారు. దేశానికి వారు చేసిన సేవ లను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కోటా శ్రీనివాసు, వివిధ విభాగాల హెచ్ ఓ డి లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో కమిషనర్ తనిఖీలు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక 9, 14 వార్డుల్లోని నాలుగు, పది సచివాలయాలను మునిసిపల్ కమిషనర్ ఎం.జస్వంతరావు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాల యం సెక్రటరీల విధినిర్వహణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాల ప్రదర్శ నను పరిశీలించారు. రికార్డుల నిర్వహణను సిబ్బంది ద్వారా తెలుసుకుని, వారికి పలు సూచనలు చేశారు. వార్డు, సచివాలయ సెక్రటరీలతో కమిషనర్ మాట్లా డుతూ ప్రభుత్వం నిర్దేశించిన జాబ్ చార్ట్ ప్రకారం, పుర పాలక, ఇతర శాఖల ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం విధులను నిర్వహిం చాలని ఆదేశించారు.

సెయింట్ థామస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం సెయింట్ థామస్ స్కూల్లో నందు సోమవారం అభినం దన సభ జరిగినది.ఈ సభలో కేరళ ఇంగ్లీష్ మిడియం హై స్కూల్‌లో ఏర్పాటుచేసిన అభినందన సభలో భాగంగా రాష్ట్రస్థాయిలో జరిగిన ఫెన్సింగ్ గేమ్ లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా నుండి రాష్ట్రస్థాయికి సెలక్ట్ అయి విజయం సాధించారు. విద్యార్థులు ఈ నెల కర్నూలు జిల్లాలోని మాంటిసోసరి స్కూల్‌లో ఈ 27 నుండి 29 వరకు జరిగిన ఫెన్సింగ్ 66వ ఫెడరేషన్ ఆఫ్

ఆంధ్ర ప్రదేశ్ ఇంటర్ డిస్టిక్ స్కూల్ గేమ్ అండర్ 14,17 సంవత్సరాలు బాల బాలికల విభాగంలో సెయింట్ థామస్ విద్యార్థులు టి. వెంకట భవన్, వడ్రాణం. హాసిని, ఎస్. రవీంద్రనాథ్ ఠాగూర్ పాల్గొని బంగారు పతకం సాధించాడు. సెయింట్ థామస్ స్కూల్ డైరెక్టర్ పిడి థామస్, ప్రిన్సిపాల్ రోజ్ థామస్‌లు విజేతలకు అభినందనలు తెలిపారు. ఆర్.అర్జున రావు స్కూల్ కో-ఆర్డినేటర్ ఆల్బిన్,టోనీ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ప్రపంచ స్పర్శ కుష్టి వ్యాధి డే ను పురస్కరించుకొని స్థానిక ఫిరంగిపురం మండలంలోని నుదురుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డి డి ఓ డాక్టర్ షేక్ ఫరీనా బేగం ఆధ్వర్యంలో ఏఎన్ఎం లకు ఆశ వర్కర్లకు మరియు హాస్పిటల్ సిబ్బందికి కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సును నిర్వహించారు కుష్టు వ్యాధి యొక్క లక్షణాలు వ్యాధి నివారణకు తీసుకోవలసిన చర్యల గురించి డాక్టర్ ఫరీనా బేగం వివరించారు అనంతరం డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు హాస్పటల్ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు మండలంలో గల ప్రతి గ్రామంలో అవేర్నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలని డాక్టర్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎం ఓ డాక్టర్ సిహెచ్ యాని గ్రేస్ సి హెచ్ ఓ వెంకటలక్ష్మి ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

హెల్మెట్ ధరిస్తే సురక్షిత ప్రయాణం

ప్రజాశక్తి-పెదనందిపాడు రూరల్

ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని దీనివల్ల ప్రాణ రక్షణ కలుగుతుందని పెదనందిపాడు ఎస్ఐ అబ్దుల్ రెహమాన్ అన్నారు సోమవారం స్థానిక పిఎస్ కళాశాలలో విద్యార్థులకు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు అనంతరం ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీస్ స్టాప్. డిగ్రీ విద్యార్థులు. ఎన్ సి సి విద్యార్థులు హెల్మెట్ ధరించి నిర్వహించిన ర్యాలీని కళాశాలలో లావు ఆదిశేషయ్య జండా ఊపి ప్రారంభించారు హెల్మెట్ ధరించండి సురక్షితంగా ప్రయాణించండి అంటూ వీధుల్లో ర్యాలీ నిర్వహించా రూ ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.వీర రాఘవయ్య ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ పాతూరి శ్రీనివాస్ హవల్దార్ భరత్ పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు, కళాశాల విద్యార్థులు

వైసిపి యువజన నాయకుడికి నివాళి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు మండలం గోళ్ళమూడిపాడు వైసిపి యువజన విభాగం నాయకుడు మోపర్తి సుధాకర్ భౌతిక కాయానికి రావి వెంకటరమణ, సీనియర్ నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అతని కుటుంబసభ్యులను పరామర్శించి, సానుభూతి తెలిపారు.

ఆరోగ్య కేంద్రానికి వైద్యులను నియమించాలని వినతి

ప్రజాశక్తి-దుగ్గిరాల

దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గుర్తింపు ఇవ్వాలని, వైద్యులను నియమించాలని, ల్యాబ్ ఏర్పాటు చేసి, టెక్నీషియన్స్ నియమించాలని దుగ్గిరాల మండల సిపిఎం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు తహశీల్దార్ మల్లేశ్వరికి సోమవారం అర్జీ ఇచ్చారు. కూలిపోయే స్థితిలో ఉన్న ఆరోగ్య కేంద్రం భవనాన్ని బాగు చేయాలని కోరారు. ఇరవై నాలుగు గంటలు డాక్టర్లు, మందులు అందుబాటులో ఉంచాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో సిపిఎం దుగ్గిరాల మండల కార్య దర్శి జె.బాలరాజు, నాయకులు వి.సాంబశివరావు, ఎన్. యోగేశ్వరరావు, ఎం.నాగమల్లేశ్వరరావు, బి.అమ్మిరెడ్డి, ఎ.శ్రీనివాసరావు ఉన్నారు.

అంగన్వాడీ సమస్యలపై 6న ధర్నా

ప్రజాశక్తి - ఫిరంగిపురం

యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఫిబ్రవరి 6వ తేదీన జిల్లాలోని అంగన్వాడీ సెంటర్లన్నీ మూసివేసి జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొంటామని సిడిపిఒ కు డిమాండ్ల తో కూడిన వినతిపత్రాన్ని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కమిటీ అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధ్యక్షురాలు విజయకుమారి, నాయ కులు రజిని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 6న రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ఎ.పి. అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటి పిలుపునిచ్చిందన్నారు. వేతనం, గ్రాట్యూటీ, ఫేస్ అటెండెన్స్ యాప్ వద్దనే డిమాండ్‌తో పాటు ఇతర డిమాండ్లతో ఈ ధర్నా జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సెంటర్లను మూసివేసి, ఆయాలు, హెల్పర్లు గుంటూరులో జరిగే నిరసన కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు.

హరికథా కళాకారుడు కోటేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్థానిక బోస్‌రోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో నిర్వహిస్తున్న శకపురుషుని శతజయంతి వేడుకల్లో సోమవారం ఎన్టీఆర్ నటించిన మాయామశ్చీంద్ర చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. అలాగే కళాకారుల సత్కారాల్లో భాగంగా పట్టణానికి చెందిన ప్రముఖ హరి కథా కళాకారుడు బన్నరావూరి కోటేశ్వరరావును ఉత్సవ కమిటీ సత్కరించింది. కార్యక్రమంలో వి.వెంకటేశ్వరరావు, ఇ.ఆనందరావు, బి.శివసీతారాం, పి.శ్రీనివాసరావు, లింగం సాయికృష్ణ, ఆరాధ్యుల ఆదినారాయణ, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, డి.భవాని, ఎం.రాఘవరావు పాల్గొన్నారు.

గాంధీపార్క్ పనులు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

గాంధీ పార్క్ అభివృద్ధి పనులు వేగవంతం చేసి, పార్క్‌ని ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తేవటానికి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించి, చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి జిఎంసి ఎస్ఈని ఆదేశించారు. సోమవారం కమిషనరు గాంధీ పార్క్ అభివృద్ధి పనులను తనిఖీ చేసి ఇంజినీరింగ్ అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పార్క్ పనుల పురోగతిపై ఎస్.ఈ, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ గాంధీ పార్క్ అభివృద్ధి పనుల్లో భాగంగా లాన్, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు పూర్తి అయ్యాయని, మెయిన్ గేటు, వాకింగ్ ట్రాక్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. డైనోసార్ పనులు, ఇతర పనులు కూడా నిర్దేశిత గడువు ప్రకారం కాంట్రాక్టర్ పూర్తిచేసేలా ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. పార్క్ అభివృద్ధి పనుల పురోగతిపై ప్రతి రోజూ సమీక్షిస్తామన్నారు. ఎప్పటికప్పుడు నిర్దేశిత గడువులోగా పనులు జరిగేలా ఎస్.ఈ, ఈ.ఈ.లు ప్రత్యక్షంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పర్యటనలో ఎస్.ఈ. భాస్కర్, ఈ.ఈ. కోటేశ్వరరావు, డి.ఈ.ఈ.లు శ్రీనివాసరెడ్డి, కళ్యాణరావు, ఏడి.హెచ్. రామారావు, ఏ.ఈ. రాంబాబు, కాంట్రాక్టర్లు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో నూతన ఆవిష్కరణలు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

విద్యారంగంలో వైజ్ఞనిక ప్రదర్శలను ఏర్పాటు చెయ్యటం ఎంతైనా అవసరమని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య పి. రాజశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక మార్కెట్ కూడలి లోని హిందూ కళాశాలలో సైన్స్ సిటీ సౌజన్యంతో మూడు రోజుల పాటు జరగనున్న సైన్స్ ఎక్స్ -2023 ప్రారంభోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు కళాశాల ప్రిన్సిపల్ పిఎం ప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి పట్టేటి రాజశేఖర్ మాట్లాడుతూ సైన్స్ ఎగ్జిబిషన్‌ల ఏర్పాటుతో వాటిలో పాల్గొనే విద్యార్థులు తమ మేథస్సుకు పదును పెడుతూ నూతన ఆవిష్కరణలకు దోహదం చేస్తాయన్నారు. న్యూయార్క్ తదితర ప్రాంతాలలో ప్రతి సంవత్సరం తప్పని సరిగా ఒక ఉత్సవంలా సైన్స్ ఎగ్జిబిషన్లను పెడుతూంటారన్నారు. ఎంఎల్‌సి కేఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ తాను రెండున్నర దశాబ్దాల పాటు హిందూ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేసానని, ఎంతో గొప్ప చరిత్ర వున్న హిందూ కళాశాల అంతే గొప్ప స్థాయిలో సైన్స్ ఎక్స్‌పోను ఏర్పాటు చేయటం ఆనందంగా వుందన్నారు. నగర మేయర్ కావటి శివనాగ మనోహరనాయుడు మాట్లాడుతూ తాను హిందూ కళాశాల పూర్వవిద్యార్థి నేనని తన కళాశాల 300 అంశాలతో నగరంలోని 100 పాంశాలలను, కళాశాలలను సమన్వయ పరచి ఎంతో ఆసక్తికర అంశాలతో సైన్స్ ఎక్స్‌పో ఏర్పాటు చెయ్యటం సంతోషదాయకమన్నారు. విద్యాలయాలు ఎగ్జిబిషన్లతో పాటు విద్యార్థులలో క్రీడల మీద ఆసక్తిని కలికించేందుకు స్పోర్ట్స్' మీట్‌లను కూడా నేర్పాటు చెయ్యాలన్నారు. రాష్ట్రప్రభుత్వం విద్యారంగంలో విజ్ఞానాన్ని, క్రీడలను అభివృద్ధిచేసేందుకు తగిన పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. సభలో కళాశాల కార్యదర్శి చెరువు రామకృష్ణ మూర్తి, హెచ్పీహెచ్ఎస్ కౌన్సిల్ అధ్యక్షుడు గబ్బిట శివరామకృష్ణ ప్రసాద్, ఎక్స్‌పో కన్వీనర్ డాక్టర్ మన్నవ మాధవి, ఆంగ్ల శాఖ అధ్యాపకురాలు చిలకా అరుణ, వైస్ ప్రిన్సిపాల్ కేవీఎస్ దుర్గాప్రసాద్ తదితరులు ప్రసంగించారు. పలు పాఠశాలల విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆసక్తికర అంశాలను చూడటానికి బారులు తీరిన విద్యార్థులతో ప్రాంగణ కిటకిటలాడింది. మంగళ, బుధవారాలలో కూడా ప్రదర్శన వుంటుందని ఎవరైనా ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల లోపు ఉచితంగా ప్రదర్శనను తిలకించ వచ్చని నిర్వాహకులు చెప్పారు.

విజ్ఞాన్స్ యూనివర్సిటీతో జోహూ ఒప్పందం

ప్రజాశక్తి-గుంటూరు

ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న విజ్ఞాన్, జోహూ ప్రతినిధులు

తమిళనాడుకు చెందిన గ్లోబల్ టెక్నాలజీ కంపెనీ జోహో కార్పోరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీతో సోమ వారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని, యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జోహో కార్పోరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రొడక్ట్ మార్కెటింగ్ లీడ్ ఎస్.మీర, టీమ్ లీడ్ కె.మణికందరాజ్‌తో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఈ ఒప్పందం వలన జోహో సంస్థ వారు సరికొత్తగా రూపొందించిన 'జోహో యంగ్ క్రియేటర్' ప్రోగ్రామ్‌లో రిజిస్టరైన విద్యార్థులకు ఆన్‌లైన్‌తో పాటు ఫిజికల్ ట్రైనింగ్‌ని కూడా అందించి, యాప్‌ను అభివృద్ధి చేయటంలో సహాయపడతారని, స్టూడెంట్ ఎడిషన్ లైసెన్స్ ఇవ్వడంతో పాటు ట్రైనింగ్ మెటీరియల్‌ను కూడా అందచేస్తారన్నారు.అకడమిక్, పరిశోధన, ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్స్‌ను అభివృద్ధి చేస్తారన్నారు. జోహో మార్కెటింగ్ లీడ్ ఎస్.మీర మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు ఇండస్ట్రీ గానీ వృత్తితో సంబంధం లేకుండా డిజిటల్ ప్రపంచంలో వస్తున్న సాంకేతికతను స్వీకరించాలన్నారు. యంగ్ క్రియేటర్ ప్రోగ్రామ్ ద్వారా జోహో టీమ్ నిపుణులు సాంకేతికంగా ఎదురయ్యే సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించే నైపుణ్యాలను విద్యార్థులకు అందించి, భవిష్యత్తు నాయకులుగా వారిని శక్తివంతం చేయడమే తమ లక్ష్యమని తెలియజేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ ఛైర్మన్ డాక్టర్ లావురత్తయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు గైర్హాజరైతే షోకాజులు : జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ తదితరులు

ప్రజా సమస్యల పరిష్కారం అధికారుల బాధ్యత అని, జిల్లా, మండల స్థాయి అధికారులంతా తప్పని సరిగా స్పందనకు హాజరు కావాలని, హాజరు కాని వారికి షోకాజు నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లో ఎస్.ఆర్.శంకరన్ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, డిప్యూటీ కలెక్టర్ లలిత, డిఆర్ఓ కె.చంద్రశేఖర్‌రావు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా 144 మంది అర్జీలు అందచేశారు. ఆయా అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు జిల్లా అధికారులతో స్పందన అర్జీలపై సమీక్షిస్తూ స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, పరిష్కరించిన అర్జీలు రీఓపెన్ అవకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. స్పందనకు హాజరు కాని వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, మెప్మా పీడీ వెంకట నారాయణ, హౌసింగ్ పీడీ సాయినాథ కుమార్, డీపీవో కేశవరెడ్డి, సాంఘిక, సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

ప్రజల నుండి సమస్యలపై అందే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని, పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సచివాలయ కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు.సోమవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో స్పందన నిర్వహించారు.కమిషనర్ తొలుత గతవారం స్పందన ఫిర్యాదుల పరిష్కారం, స్పందన పోర్టల్, ఈఆర్‌పి, వాట్సాప్, కాల్ సెంటర్ల ద్వారా అందిన ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో, సంబంధిత కార్యదర్శులతో సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందే ఫిర్యాదుల పరిష్కారం పట్ల భాధ్యతతో వ్యవహరించాలని, ఫిర్యాదులను నిర్దేశిత గడువులోనే పరిష్కరించాలన్నారు. స్పందనలో పట్టణ ప్రణాళిక విభాగం 18, ఇంజినీరింగ్ విభాగం 4, ప్రజారోగ్య విభాగం 4, రెవెన్యూ విభాగం 9, ఉపా సెల్ విభాగం 2, మొత్తం 37 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పి.రోజా, డిప్యూటీ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ మూర్తి, సిఎంఓహెచ్ డాక్టర్ విజయలక్ష్మీ, ఎంహెచ్ఓ డాక్టర్ భానుప్రకాష్, మేనేజర్ శివన్నారాయణ, ఏసిపిలు తదితరులు పాల్గొన్నారు.

శాంతినగర్‌లో స్మశాన స్థలం

శ్మశాన స్థలాన్ని అప్పగించాలని వినతి

ప్రజాశక్తి-తెనాలి: 24వ వార్డు మల్లెపాడు శాంతినగర్‌లో ప్రభుత్వం కేటాయించిన శ్మశాన భూమి ఆక్రమణలకు గరైదని, స్థలాన్ని సర్వే చేసి అప్పగించాలని సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం స్థానికులు తహశీల్దార్‌కు స్పందనలో ఫిర్యాదు చేశారు. స్మశానానాకి ప్రభుత్వం కేటాయించిన స్థలం అక్రమణకు గురై 97 సెంట్ల భూమిలో కనీసం అరెకరం కూడా లేదని వారు తెలిపారు. పైగా పల్లపు ప్రాంతంలో ఉండి సమాధి చేసేందుకు ఇబ్బందులు కూడా ఉన్నాయని తహశీల్దార్‌కు వివరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.రవికుమార్, ములకా శివసాంబిరెడ్డి, పలువురు స్థానికులు ఉన్నారు.

నాట్కో కేంద్రం సందర్శించిన యలవర్తి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి లోని నాట్కో కేంద్రాన్ని సోమవారం జింకాన బోర్డ్ ఆఫ్ ట్రస్టీ డాక్టర్ యలవర్తి రామరాజ భూషణుడు రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్ సులోచన దంపతులు సందర్శించారు. క్యాన్సర్ రోగులకు అందుబాటులో ఉన్న అత్యాధునిక సౌకర్యాలు, రోగులకు నాట్కో ట్రస్ట్ అందిస్తున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రేడియో థెరపీ విభాగాధిపతి డాక్టర్ దుర్గా ప్రసాద్, డాక్టర్ శ్రీనివాస్, మెడికల్ అంకాలజీ విభాగాధిపతి డాక్టర్ శివరామకష్ణ, నాట్కో క్యాన్సర్ సెంటర్ సమన్వయ కర్త అశోక్ కుమార్ సెంటర్ పాల్గొన్నారు.

మల్లిక స్పైయిన్‌లో అత్యాధునిక పరికరాలు

నిలబడి తీయించుకునే ఎంఆర్ఐ, రీహాబ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు



జ్యతి ప్రజ్వలనలో రాజశేఖరన్ తదితరలు

దక్షిణ భారతదేశంలోనే మొదటి సారిగా గుంటూరు కొత్తపేటలోని మల్లిక స్పైయిన్ సెంటర్‌లో నిల్చుని, కూర్చుని తీయించుకునే అత్యాధునిక అప్‌బ్రైట్ ఎమ్మారై మెషిన్‌ను ప్రారంభించారు. కోయంబత్తూరు గంగా హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ ఎస్.రాజశేఖరన్ ముఖ్య అతిథిగా పాల్గొని అత్యాధునిక ఎంఆర్ఐ మెషిన్‌ను ప్రారంభించారు. రోడ్డు ప్రమాదాల ద్వారా వెన్నెముక విరిగిని, వెన్నెముక సమస్యల ద్వారా వచ్చే పక్షవాతం, మంచానికే పరిమితమైన వారిని ఎవరిపై ఆధారపకుండా జనజీవన స్రవంతిలో నిలిపే మల్లిక స్పైయిన్ రిహాబ్ సెంటర్‌ను ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా గుంటూరు మల్లిక స్పైయిన్‌లో ప్రారంభించారు. ఈ అధునిక వైద్య సౌకర్యాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని, మల్లిక స్పైయిన్ సెంటర్ అధినేత, సీనియర్ స్పైయిన్ సర్జన్ డాక్టర్ జె.నరేష్‌బాబు కోరారు. స్పైయిన్ సొసైటీ ఆరో వార్షికోత్సవం సందర్భంగా లైవ్ సర్జరీలు చేశారు. ఏపీలో తొలిసారిగా జరిగిన లైవ్ సర్జరీల్లో వెన్నెముక ఆపరేషన్లలో పాటించాల్సిన మెలకువల గురించి, అతిచిన్న రంధ్రం ద్వారా వెన్నెముక సర్జరీలో వచ్చిన ఆధునిక వైద్య పద్దతుల గురించి వివరించారు. ఎనిమిది సర్జరీలను డాక్టర్ నరేష్‌బాబు లైవ్‌లో వివరించారు. డాక్టర్ రాజశేఖరన్ వెన్నెముకల్లో వచ్చే సాధారణ సమస్యల గురించి 25 ఏళ్ల స్పైయిన్ సర్జరీల అనుభవం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో సీనియర్ వైద్యులు, అసోసియేషన్ నాయకులు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ ధర్మారావు, డాక్టర్ అమర్‌నాథ్, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ సీతారామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.